క్లుప్తంగా

ఎంపీని కలిసిన యడం బాలాజీ


ఎంపీ సురేష్‌ను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న బాలాజీ

యద్దనపూడి: రెండోసారి బాపట్ల ఎంపీగా పోటీచేస్తున్న సందర్భంగా రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు, బాపట్ల ఎంపీ నందిగం సురేష్‌ను ఆదివారం పర్చూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి యడం బాలాజీని ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బాలాజీ వెంట నాయకులు ఉన్నారు.

వెంకటేష్‌కు అభినందనలు తెలిపిన మాజీ ఎంపీ


వెంకటేష్‌కు పుష్పగుచ్ఛాలు అందిస్తున్న మాజీ ఎంపీ సాంబు

చీరాల టౌన్: కొద్దిరోజుల్లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కరణం వెంకటేష్ విజయం పక్కాగా సాధించి చీరాల సీటును సీఎం జగన్ మోహన్‌రెడ్డికి అందిస్తామని మాజీ ఎంపీ చిమటా సాంబు అన్నారు. ఆదివారం మండలంలోని రామకృష్ణాపురంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చీరాల ఎమ్మెల్యే వైఎస్సార్ సీపీగా అభ్యర్థిగా కరణం వెంకటేష్‌ను ప్రకటించడంతో మాజీ ఎంపీ సాంబు మర్యాద పూర్వకంగా కలిసి వెంకటేష్‌కు పుష్పగుచ్ఛాలు అందించారు. 2024 ఎన్నికల్లో కరణం వెంకటేష్ విజయం సాధిస్తారని చీరాలలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేయడంతో పాటుగా సీఎంగా జగనన్న మళ్లీ పరిపాలన చేస్తారని మాజీ ఎంపీ అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ ఛైర్మన్ జైసన్ బాబు, మున్సిపల్ కౌన్సిలర్లు కీర్తి వెంకటరావు, బత్తుల అనీల్, తదితరులు ఉన్నారు.

చీరాలలో పోలీసుల కవాతు


ర్యాలీ చేస్తున్న పోలీసులు, కేంద్ర బలగాలు


చీరాల టౌన్: ఎన్నికల నేపథ్యంలో పోలీసులు, కేంద్ర బలగాలు చీరాల వీధుల్లో కవాతు నిర్వహించారు. ఆదివారం ప్రత్యేక పోలీసు బృందాలతో పాత చీరాల రైల్వే గేట్ దగ్గర నుంచి కొత్తపాలెం మీదుగా స్వర్ణ రైల్వే గేట్ వరకు ర్యాలీ నిర్వహించారు.

ఘనంగా నవగ్రహ విగ్రహ ప్రతిష్ట

చినగంజాం: స్థానిక గంగా పార్వతీ సమేత చిదంబరేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం నవగ్రహ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలను నిర్వహించి వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ విగ్రహాలను ప్రతిష్ఠించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు విశేషంగా పాల్గొన్నారు.

చెప్పాడంటే.. చేస్తాడంతే

- అభివృద్ధిలో దూసుకుపోతున్న పంగులూరు మండలం
- గ్రామాల్లోనే ప్రభుత్వ కార్యాలయాలు
- 14 సచివాలయాల పరిధిలో రూ.255 కోట్లు లబ్ధి


పంగులూరులో నిర్మాణంలో ఉన్న జగనన్న కాలనీలు



జే.పంగులూరు: రాష్ట్రంలో ఐదేళ్ల వైఎస్సార్ సీపీ పాలన పెనుసంచలనం. ఎన్నో సంస్కరణలు మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి పాటుపడిన ఏకైక సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి. ఒక పక్క సంక్షేమ పథకాలు మరో పక్క అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ పాలన తనదైన ముద్ర వేశారు. అద్దంకి నియోజకవర్గం పంగులూరు మండలం అభివృద్ధిలో, సంక్షేమ ఫలాల్లో ముందుకు దూసుకువెళ్లింది. జగనన్న సుపరిపాలనతో పార్టీలకు అతీతంగా గ్రామాల్లో అభివృద్ధి జరిగింది.

గ్రామాల అభివృద్ధికి కోట్లలో ఖర్చు..

మండలంలోని 21 గ్రామాలకు 14 సచివాలయాలకు గాను సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ సెంటర్లు, పాల కేంద్రాలు శాశ్వత భవన నిర్మాణానికి ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు పెట్టింది. గ్రామంలో సచివాలయ నిర్మాణానికి ఒక్కో సచివాలయం నిర్మాణానికి రూ. 43.6 లక్షలు కాగా 14 సచివాలయాల నిర్మాణానికి రూ. 610.4 లక్షలు ఖర్చు చేసింది.

- రైతు భరోసా కేంద్రానికి రూ. 23.94 లక్షలు కాగా, 13 రైతు భరోసా కేంద్రాల నిర్మాణానికి రూ.311.22 లక్షలు ఖర్చుపెట్టారు.
- విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మాణానికి రూ.20.80 లక్షలు కాగా 10 విలేజ్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణానికి రూ.208 లక్షలు కేటాయించారు.
- బల్క్ మిల్క్ పాల కేంద్రం నిర్మాణాకి రూ. 17.67 లక్షలు ఖర్చు చేసి భవనాలను నిర్మించింది.

నాడు–నేడు కింద పాఠశాలల అభివృద్ధి..

మండల పరిధిలోని 21 గ్రామాలకు గాను 44 ప్రభుత్వ పాఠశాలు ఉన్నాయి. వాటిలో ప్రాథమిక పాఠశాలలు 31, ప్రాథమికోన్నత పాఠశాలలు 7, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు 6 ఉన్నాయి. పాఠశాలలో విద్యార్థులు అన్ని వసతులు కల్పించేందుకు ప్రభుత్వం నాడు–నేడు కింద ప్రభుత్వ పాఠశాలలు రూపు రేఖలు మార్చింది. నాడు–నేడు కింద పాఠశాలలకు అదనపు తరగతి గదులు, డ్రింకింగ్ వాటర్, రన్నింగ్ వాటర్, టాయిలెట్స్ నిర్మాణం, అన్ని మౌలిక వసతులు కల్పించింది ప్రభుత్వం. ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా రూపు రేఖలు మారాయి. మొదటి విడత నాడు–నేడు కింద 24 పాఠశాలల్లో మౌలిక వసతులు రూప కల్పనకు రూ. 450 లక్షలు ఖర్చు చేసింది ప్రభుత్వం. రెండో విడత కింద 21 పాఠశాలలు తీసుకొని వాటిలో 6 పాఠశాలలు మౌలిక వసతులు, 7 పాఠశాలలు అదనపు తరగతి గదులు నిర్మాణం, 8 అంగన్‌వాడీ కేంద్రాలు మరమ్మతుల కోసం ఎంపిక చేశారు. వాటికి గాను ప్రభుత్వం రూ. 270 లక్షలు ఖర్చు చేసింది.

జగనన్న కాలనీల నిర్మాణంతో ఊళ్లు..

పేదల సొంతింటి కల సాకారం చేస్తూ కాలనీలు కాదు గ్రామాలనే తలపిస్తున్నాయి జగనన్న లేఔట్లు. ఇళ్ల పట్టా పొందిన లబ్ధిదారుడు తమ స్థలాల్లో చురుగ్గా ఇళ్లు నిర్మించుకుంటున్నారు. మండలంలో 12 జగనన్న లే ఔట్లు కాగా వాటిలో వాటిలో 676 ఇళ్ల స్థలాలకు గాను 462 ఇళ్లు మంజూరు అయ్యాయి. వాటిలో 70 శాతం ఇళ్ల నిర్మాణాలు పూర్తికాగా, 30 శాతం ఇళ్ల నిర్మాణాలు వివిధ దశలో ఉన్నాయి. డీబీటీ, నాన్ డీబీటీ పథకాల ద్వారా జగనన్న ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి మండలంలోని 14 సచివాలయాల పరిధిలో రూ.255 కోట్లు సంక్షేమ ఫలాలు బటన్ నొక్కడం ద్వారా లబ్ధిదారులు ఖాతాలో జమయ్యాయి.


డ్వాక్రా మహిళలకు నాలుగో విడత చెక్కు పంపిణీ చేస్తున్న చిన హనిమిరెడ్డి (ఫైల్)

మండలంలో అందిన సంక్షేమ ఫలాలు..

పథకం	లబ్ధి దారులు	డబ్బు (రూ.కోట్లల్లో)
జగనన్న అమ్మఒడి	4412	19.56
జగనన్న వసతి దీవెన	2989	7.6
జగనన్న విద్యాదీవెన	3104	8.84
వైఎస్సార్ రైతుభరోసా	7358	34.51
వైఎస్సార్ సున్నా వడ్డీ	3071	6.05
ఉచిత పంట బీమా	1836	5.83
రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ	1548	0.9
వైఎస్సార్ సున్నా వడ్డీ	10329	5.6
వైఎస్సార్ పెన్షన్ కానుక	8163	78.7
వైఎస్సార్ చేయూత	3935	22.87
వైఎస్సార్ ఆసరా	8488	30.87
వైఎస్సార్ బీమా	1206	5.50
వైఎస్సార్ కాపునేస్తం	1409	1.16
వైఎస్సార్ నేతన్న నేస్తం	155	1.0
జగనన్న చేదోడు	541	1.78
వైఎస్సార్ లా నేస్తం	3	25000 వేలు
వైఎస్సార్ వాహనమిత్ర	423	1.62
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	1169	1.79
అర్చకులకు, పాస్టర్లకు, ఇమామ్లకు ఆర్థిక సాయం	36	69 లక్షలు
ప్రత్యేక కోవిడ్ సాయం	11321	1.21
వైఎస్సార్ ఈబీసీ నేస్తం	1173	3.52
ఆరోగ్యశ్రీ	19602	8.29
జగనన్న తోడు	2343	6.92
జగనన్న ఇల్లు	964	11.63


సుందరంగా ఉన్న చందలూరు పాఠశాల ప్రధాన ద్వారం


జగనన్న కాలనీలో పూర్తయిన ఇల్లు


కొండమంజులూరులో పాఠశాల తరగతి గది



జగనన్న పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారు

జగన్న ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో మహిళలు ఆర్థిక పురోగతి సాధిస్తున్నారు. బడుగ, బహీన వర్గాలకు జగనన్న ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుంది. ప్రజా పాలనలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుంది. ప్రభుత్వ పథకాలు వినయోగించుకొని అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్నారు. మహిళల అభ్యున్నతికి ఎప్పుడు వైఎస్సార్ సీపీ కృషిచేస్తుంది. నియోజకవర్గంలోని ఐదు మండలాల అభివృద్ధిలో నా మార్కు కనపడుతుంది.

– పానెం చిన హనిమిరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి



మహిళలకు అండగా జగనన్న..

ప్రతి మహిళలకు ఎప్పుడూ మన ముఖ్యమంత్రి అండగా ఉంటాడు. మా గ్రూపు మొదలు పెట్టి ఇప్పటికి 32 సంవత్సరాలు అయింది. వైఎస్సార్ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి డ్వాక్రా మహిళల జీవితాల్లో వెలుగులు వచ్చాయి. ఇంటి పంట మా పేరునే, లోన్లు మా పేరునే ప్రతి పథకం మహిళలకే ఇస్తున్న వారికి వెన్నటి ఉంటున్నాడు మన ముఖ్యమంత్రి. మా గ్రూపునకు వైఎస్సార్ ఆసరా కింద నాలుగో విడత రూ. 1 లక్ష ఖాతాలోకి జమయ్యాయి.

– తాళ్లూరి జయమ్మ, బూదవాడ

నేటి నుంచి ఒంటిపూట బడులు

కారంచేడు: వేసవిని దృష్టిలో ఉంచుకొని విద్యాశాఖ అధికారులు సోమవారం నుంచి ప్రభుత్వ పాఠశాలలకు ఒంటిపూట బడులు నిర్వహించేలా ఉత్తర్వులు ఇచ్చారని ఎంఈఓలు ఎంవీ సత్యన్నారాయణ, మొలబంటి వెంకటేశ్వర్లులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పదోతరగతి పరీక్షలు జరిగే స్వర్ణ ఉన్నత పాఠశాలలో మాత్రం మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 5గంటల వరకు తరగతులు జరుగుతాయన్నారు. అలాగే మిగిలిన అన్ని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ఉదయం 7:30 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు తరగతులు జరిపించాల్సి ఉందని వారు పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన ఉపాధ్యాయులు ఈ సమయపాలను దృష్టిలో ఉంచుకోవాల్సి ఉందన్నారు.

నేటి నుంచి పది పరీక్షలు

కారంచేడు: సోమవారం నుంచి నిర్వహించనున్న పదో తరగతి పరీక్షలకు సర్వ సిద్ధంగా ఉందని రూట్ ఆఫీసర్లు, ఎంఈఓలు ఎంవీ సత్యన్నారాయణ, మొలబంటి వెంకటేశ్వర్లులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో స్వర్ణ ఉన్నత పాఠశాల ఒక్కటి మాత్రమే ఎగ్జామ్ సెంటర్‌గా ఎంపికైందన్నారు. ఈసెంటర్‌లో కుంకలమర్రు, కొడవలివారిపాలెం, స్వర్ణ ఉన్నత పాఠశాలలకు చెందిన 149 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారన్నారు. ఎగ్జామ్ చీఫ్‌గా జే శేఖర్‌బాబు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్‌గా జీ భాస్కరరావులు వ్యవహరిస్తారన్నారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలను రాసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు


ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లింలు


మార్టూరు: మండల కేంద్రం మార్టూరులోని మసీదులో ముస్లింలకు వైఎస్సార్ సీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం మస్తాన్‌వలి ఆదివారం సాయంత్రం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లింలకు విందు ఏర్పాటు చేశారు రాబోయే ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గెలుపొందాలని మసీదులో ప్రార్థన నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

డాక్టర్ ప్రసాద్ మరణం చీరాల ప్రాంతానికి తీరనిలోటు


ప్రసాద్ మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కరణం


ప్రసాద్ మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్

- నివాళులర్పించిన ఎమ్మెల్యే కరణం బలరాం, వెంకటేష్


వెంకటేశ్వర ప్రసాద్ (ఫైల్)

చీరాల: చీరాల ప్రాంతంలో వేలాది మంది ప్రజల అనారోగ్య సమస్యలను పరిష్కరించి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దిన గొప్ప వైద్యుడు డాక్టర్ పోలవరపు వెంకటేశ్వర ప్రసాద్ మరణం చీరాల ప్రాంతానికే తీరని లోటని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, చీరాల వైఎస్సార్ సీపీ అభ్యర్థి కరణం వెంకటేష్‌లు అన్నారు. అనారోగ్యంతో మృతిచెందిన సరస్వతి నర్సింగ్ హోం అధినేత, సీనియర్ వైద్యులుగా పేరుగాంచిన డాక్టర్ ప్రసాద్ మృతదేహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గత 40 ఏళ్లుగా చీరాల, పర్చూరు, బాపట్ల నియోజకవర్గాలకు చెందిన వేలాది మందికి వైద్య సేవలు అందించి వైద్యులకు పెద్ద దిక్కుగా ఉన్న ప్రసాద్ మరణం తీరని లోటన్నారు. డాక్టర్ కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్యపడవద్దని సూచించారు. వీరి వెంట మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ ఛైర్మన్ జైసన్‌బాబు, డాక్టర్ హైమాసుబ్బారావు, డాక్టర్ ఐ.బాబూరావు, మున్సిపల్ కౌన్సిలర్లు కీర్తి వెంకటరావు, బత్తుల అనీల్, అరుణ్, మామిడాల సుబ్బారావు, నాయకులు అంజమ్మ, చంద్ర, వాసిమళ్ల వాసు, శ్రీను తదితరులు ఉన్నారు. అలానే చీరాల ఐఎంఏ వైద్యులు, మెడికల్ సిబ్బంది, ల్యాబ్ టెక్నీషియన్లు, ప్రజలు డాక్టర్ ప్రసాద్ మృతదేహానికి నివాళులర్పించారు.

యువతకు ‘ప్రకాశం’ జీవితం ఆదర్శం


పుస్తకాన్ని ఈఈకి అందిస్తున్న శ్రీరామచంద్రమూర్తి

అద్దంకి: యువతకు ప్రకాశం పంతులు జీవితం ఆదర్శమని సాహితీవేత్త డీవీఎం సత్యనారాయణ అన్నారు. పుట్టంరాజు బుల్లెయ్య రామలక్ష్మమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక మారం వారి సేవాసదన్‌లో ఆదివారం పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి రచించిన ప్రతిభామూర్తి ప్రకాశం పంతులు పుస్తకావిష్కరణ సభ నిర్వహించారు. ఈ సభకు డీవీఎం సత్యనారాయణ అధ్యక్షత వహించారు. లక్కరాజు విశ్వమోహన్ సభాహ్వానం పలికారు. పుస్తకాన్ని విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజినీర్ ఎస్ మస్తానర్‌రావు ఆవిష్కరించారు. మొదటి పుస్తకాన్ని వీరవల్లి సుబ్బారావుకు అందించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ అద్దంకిలో ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు విగ్రహం ఎలా నిలబడిందనే విషయాన్ని తెలుసుకోవడం కోసం శ్రీరామచంద్రమూర్తి ఈ పుస్తకాన్ని చాలా బాగా రాశారన్నారు. నారాయణం బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రకాశం జీవితంలో ఎన్నో సాహ ఘట్టాలున్నాయని చెప్పారు. ఆయన జీవితమే సాహసాల పుట్ట అని చెప్పారు. నేటి విద్యార్థులకు ఆయనజీవితం మార్గదర్శి అవుతుందని చెప్పారు. అన్నంనేని వెంకట్రావు అద్దంకిలో ప్రకాశం పాదముద్రలు పడిన చోట ప్రకాశం విగ్రహం నెలకొల్పడం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. తరువాత శ్రీరామచంద్రమూర్తి దంపతులను మిత్రమండలి తరుపున ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో యూ దేవపాలన, వారణాశి రఘురామశర్మ, ఇలపావులూరి శేషతల్పసాయి, కేవీ పోలిరెడ్డి, జమ్మలమడక హనుమంతరావు, ఈదర శివప్రసాద్, మలాది శ్రీనివాసరావు, మహ్మద్ రఫీ, వామరాజు వెంకటేశ్వర్లు, ఓరుగంటి ప్రసాదరావు సాహితీవేత్తలు పాల్గొన్నారు.

సత్రం అభివృద్ధికి సహకారం


మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

అద్దంకి: సత్ర కమిటీ సభ్యులు సత్ర అభివృద్ధికి సహకరించాలని సత్రం కమిటీ నాయకుడు శ్యామల చలమారెడ్డి అన్నారు. స్థానిక వేమారెడ్డి సేవా సమితి సత్రంలో ఆదివారం సత్రం కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సత్రం జమా ఖర్చులు వెల్లడించారు. రాబోయో తిరునాళ్లలో చేయనున్న అన్నదానం గురించి చర్చించారు. ఈ సందర్భంగా చలమారెడ్డి మాట్లాడుతూ దాతలు సంఘ సభ్యుల సహకారంతో సత్రాన్ని తీర్చిదిద్దినట్లు చెప్పారు. రాబోయో కాలంలో మరింతగా అభివృద్ధి చేసుకునేందుకు మీ అందరి సహాయ సహకారాలు కావాలని కోరారు. ఈసభలో వైఎస్సార్ సీపీ నాయకుడు పానెం శ్రీనివాసరెడ్డి, చలమారెడ్డి, సోమా శ్రీనివాసరెడ్డి, బిజ్జం వెంకట కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి సంగు నాగిరెడ్డి, వ్యవస్థాపకుడు ప్రభాకర్‌రెడ్డి, ఆవిశన ప్రభాకర్‌రెడ్డి, కోట వెంకటేశ్వరరెడ్డి, పాకనాటి అంజిరెడ్డి, యెనుముల శ్రీనివాసరెడ్డి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి పాటించాలి


ఆర్ఆర్ రోడ్డులో రాజకీయ పార్టీల నాయకుల విగ్రహాలకు ముసుగు వేసిన చిత్రం


చినగంజాంలో ఎన్నికల కమిషన్ నియమావళిపై సూచనలిస్తున్న ఎంపీడీవో

చీరాల టౌన్: ఎన్నికల కమిషన్ ఆదేశాలను విధిగా చీరాల నియోజకవర్గంలో అమలు చేయడంతో పాటుగా ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు తీసుకుంటున్నామని చీరాల నియోజకవర్గ ఎన్నికల అధికారి, ఆర్డీవో జి. సూర్యనారాయణరెడ్డి తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున ఆదివారం ఉదయానికల్లా నియోజకవర్గంలోని చీరాల మున్సిపాలిటీ, చీరాల రూరల్ మండలం, వేటపాలెం మండలంలో ఉన్న అన్నీ రాజకీయ పార్టీల నాయకుల విగ్రహాలకు గుడ్డలు కట్టి మూసివేయించామన్నారు.

ఎలక్షన్ కోడ్‌తో విగ్రహాలకు ముసుగులు

కారంచేడు/చినగంజాం: ఎన్నికల కమిషన్ జారీ చేసిన నియమ నిబంధనలు ప్రతి ఒక్కరూ విధిగా పాటించాలని లేకుంటే చర్యలు తప్పవని ఎంపీడీఓ యూబీ వరప్రసాదర్ అన్నారు. ఆదివారం ఆయన మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌లో భాగంగా మండలంలోని పలు పంచాయతీ, సచివాలయాలలో పర్యటించి పరిశీలించారు. సిబ్బందిని వెంట తీసుకొని వెళ్లి వాటిని ఆయన స్వయంగా తొలిగించే కార్యక్రమాన్ని నిర్వహించారు. చినగంజాం, మున్నంవారిపాలెం తదితర పంచాయతీలను సందర్శించి అక్కడి రాజకీయ నాయకుల విగ్రహాలు, ఫోటోలను మూసి ఉంచారా లేదా అనే విషయాలను పరిశీలించి అధికారులకు సూచనలిచ్చారు. .

- ఎన్నికల కోడ్ అమలుకు అధికారులంతా పూర్తి సహకారం అందించాలని ఆర్డీఓ, పర్చూరు ఈఆర్ఓ జీ రవీందర్ అన్నారు. ఆదివారం ఇంకొల్లు మండలంలోని పలు గ్రామ పంచాయతీలను ఆయన సందర్శించి మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలును ఆయన పరిశీలించారు. ఎంపీడీవో ప్రమీల మండలంలోని ఇంకొల్లు, పావులూరు, భీమవరం, కొణికి, దుద్దుకూరు, వంకాయలపాడు వంటి పలు పంచాయతీలను సందర్శించి పరిశీలించారు.

చెన్నుపల్లిలో రేపు జేఏఎస్ క్యాంపు

బల్లికురవ: జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత క్యాంపు మంగళవారం చెన్నుపల్లి గ్రామంలో నిర్వహిస్తున్నట్లు గుంటుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి షేక్ రమీజ్ అహమ్మద్ ఆదివారం తెలిపారు. మొదటి విడతలో చూపించుకున్న రోగులు కేస్‌షీట్లు రిపోర్టులతో శిబిరానికి హాజరు కావాలన్నారు. తమతో పాటు కార్పొరేట్ వైద్యులు శిబిరానికి వస్తున్నారని, సద్వినియోగ పరుచుకోవాలని వైద్యాధికారులు కోరారు.

ఎంపీని కలిసిన బల్లికురవ నాయకులు


ఎంపీ సురేష్‌తో మండల నేతలు

బల్లికురవ: వైఎస్సార్ సీపీ బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా రెండోసారి నందిగం సురేష్ ఎంపిక చేయటంతో ఆదివారం బల్లికురవ మండలంలోని వివిధ గ్రామాల నేతలు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీ నివాసం ఉద్దండరాయుని పాలెం వెళ్లిన వారిలో వెలమవారిపాలెం సర్పంచ్ నూనె ప్రభుదాస్ వివిధ గ్రామాల నేతలు తంగిరాల అయ్యన్న జంగాల నోహా, పందిరి మరియబాబు, ఎజోబు, బొంతు మోహన్, మందా ప్రభాకర్, కందుకూరు పేతురు, బండి గంగా ప్రసాద్ హరిబాబు, కోటావారిపాలెం కోటి, తదితరులు ఉన్నారు.

నేటి నుంచి నరసింహ స్వామి ఉత్సవాలు

కురిచేడు: మండలంలోని దేకనకొండ వద్ద గల సింగరకొండపై వేంచేసి ఉన్న యోగానంద లక్ష్మీనరసింహ స్వామి ఉత్సవాలు సోమవారం నుంచి ప్రారంభమవుతున్నట్లు శేష భట్టర్ గురురాజీ తెలిపారు. సోమవారం కల్యాణ మహోత్సవం జరుగుతుందని తెలిపారు.

ఐకమత్యంతో పనిచేయాలి

చీరాల రూరల్ : రానున్న సార్వత్రిక ఎన్నికలలో చీరాల అసెంబ్లీ స్థానాన్ని పార్టీ అధి నాయకత్వం ఎవరిని నియమిస్తే వారికి ఐకమత్యంతో పనిచేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గంటా అంజిబాబు సూచించారు. ఆదివారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి నిర్వహించిన సమావేశంలో అంజిబాబు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్నాయని, ప్రజాస్వామ్య మనుగడకే ప్రమాదం పొంచివుందని చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పార్టీ బలోపేతానికి గెలుపునకు కృషి చేయాలని ఆయన కోరారు. సమావేంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి ఎస్‌కె. అలీంబాబు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కర్రెద్దుల సురేష్ పాల్గొన్నారు.